

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,20 జనవరి 2026

8 పేజీలు

## పోలవరం ప్రాజెక్ట్ చేరుకున్న
# విదేశీ నిపుణుల బృందం

- పాల్గొన్న అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు






**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతిని పరిశీలించేందుకు విదేశీనిపుణుల బృందం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి సోమవారం చేరుకుంది.బృందంలో విదేశీనిపుణులు సీన్ హించిబెర్గెర్ , డేవిడ్ బి పాల్,జియాన్ ఫ్రాంకో డిసీకో ఉన్నారు.వీరు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ఆరోవిడత పర్యటిస్తున్నారు.

వీరి వెంట కేంద్ర జల సంఘంలోని వివిధ విభాగాల అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్‌తివారి,హేమంత్‌గౌతమ్, సిఎస్‌ఎంఆం ఎస్ అధికారులు మనీష్ గుప్తా ,రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధి వివిఎస్‌రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్యకార్యదర్శి ఎం. రఘురాం, డైరెక్టర్ కె.శంకర్, ఆంధ్ర ప్రదేశ్ జలవనరులశాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వర రావు,ఎన్ఐఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని ,సీడీఓ చీఫ్ ఇంజనీర్ ఉన్నారు. వీరికి జలవనరుల శాఖ ఈఎన్‌సి కే నరసింహమూర్తి, పోలవరం ఎస్ఈ రామచంద్ర రావు,ఎంఈఐఎల్‌జనరల్ మేనేజర్ గంగాధర్,డిజిఎం మురళిపమ్మి స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని నిపుణుల బృందానికి వివరించిన జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఏంఈ ఐ ఎల్ ప్రతినిధులు. నేడుగ్యాప్ 1,డి హిల్, గ్యాప్ 2,జి హిల్,ప్రధాన డాం ఎగువ,దిగువ భాగాలు,డివాల్ ,డీవాటరింగ్ ఛానల్,రాక్ ఫిల్, క్లే స్టాక్ పరిశీలించిన నిపుణుల బృందం.

## ప్రతి అర్జీని ఛాలెంజ్‌గా
# తీసుకుని పరిష్కరించాలి

- దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- అర్జీదారుల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కారవేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, నగర పాలక సంస్థ కమీషనరుఏ.భానుప్రతాప్‌లు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మన దగ్గరకు వచ్చిన ఫిర్యాదు దారులతో ఆప్యాయతతో పలకరించి సమస్యలను పూర్తిగా విని చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్‌యస్,రెవిన్యూక్లినిక్‌లలో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. పిజిఆర్‌యస్‌లో 206అర్జీలు అందాయని తెలిపారు.ఏ శాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారం చూపాలని, వేరే శాఖకు పంపినట్లయితే కాలయాపనలు జరిగి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు.

- తరువాయి 2లో..



# గుంటుపల్లి బౌద్ధ గుహలు పరిశీలించిన జపాన్ యువతి

**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** కామవరపుకోట మండలంలో ప్రసిద్ధిగాంచిన గుంటుపల్లి బౌద్ధారామాలు జపాన్‌కు చెందిన అరియానా అనే మహిళా పర్యాటకురాలు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా అరియానా బౌద్ధ గుహలను పరిశీలించారు. సిబ్బందితో కలిసి బౌద్ధాలయం విశిష్టతను అడిగి తెలుసుకున్నారు.బౌద్ధ గుహల వద్ద ఆమె సెల్ఫోన్లో ఫోటోలు తీసుకున్నట్లు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై
# కేసులు నమోదు

ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్‌శివ కిషోర్,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై ఏలూరు ట్రాఫిక్ పోలీసులు ఏలూరు వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఏలూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రావు తన సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూన్న 15 మందిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు.వారిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. నిందితులను కోర్టులో హాజరు పరిచే ముందు ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావువారికి ప్రత్యేకకౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మద్యం సేవించి వాహనం నడపడం అంటే మిమ్మల్ని మీరు ప్రమాదంలో నెట్టు కోవడమే కాకుండా, రోడ్డు పై వెళ్లే అమాయకుల ప్రాణాలను

- తరువాయి 2లో..

# అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

- **పిజిఆర్ఎస్‌లో 139, రెవెన్యూ క్లినిక్‌లో 54 దరఖాస్తులు స్వీకరణ**
- **సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి**






**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పీజీ ఆరచవతీతీచసచవతీతీచస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాకెసిహెచ్ అప్పారావు, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, జిల్లాలో పలుప్రాంతాల నుండివచ్చిన ప్రజలనుంచి పిటిషన్లు స్వీకరించారు.ఈసందర్భంగాజిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగాపరిశీలించి,నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

- రెవెన్యూ క్లినిక్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

–తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రెవెన్యూ క్లినిక్ కౌంటర్లను సందర్శించి,భూ సమస్యలపై అందినఫిర్యాదులను పరిశీలించారు. దరఖాస్తులను ఏ విధంగా పరిశీలిస్తున్నారు,వారికి ఏ విధంగా సమాధానం తెలియజేస్తున్నారు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి తదితర వివరాలను అక్కడ విధుల్లో ఉన్న డిప్యూటీ తహసిల్దార్లను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.భూసమస్యలపరిష్కారానికి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడాలని సూచించారు.భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు

- తరువాయి 2లో..

# ఎమ్మార్వీకి సంక్రాంతి జాతీయ సాహిత్య అవార్డు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** బెంగుళూరులో కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన బహుభాషా కవి సమ్మేళనంలో పెనుగొండ కవి, ఎమ్మార్వీ సత్యనారాయణ మూర్తి 'సంక్రాంతి జాతీయ సాహిత్య అవార్డు 2026' అందుకున్నారు.సోమవారం మూర్తి విలేకరులతో మాట్లాడుతూ బెంగుళూరులో ఇండో ఆషియన్ అకాడమీలో జరిగిన సాహిత్య సభలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చంద్ర శేఖర్ ఆజాద్, సంస్థ ఛైర్మన్ డాక్టర్ బి. మాల్యాద్రి, అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్. నరేంద్ర బాబు, ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎం.వి లక్ష్మిల సమక్షంలో ఈ అవార్డును అందుకున్నానని అన్నారు.తెలుగుభాషా అభిమాని గురించి తాను చదివిన 'మార్గదర్శి' కవిత అందరినీ ఆకట్టుకుందని, సంస్థ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు అని అన్నారు. తెలుగు, తమిళం,కన్నడ, మలయాళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో కవులు కవితలు చదివారని మూర్తి అన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు మూర్తికి అభినందనలు తెలిపారు.

## డయాలసిస్ టెక్నిషియన్ ఆత్మహత్యపై విచారణ

**– మెడికల్ సూపరింటెండెంట్ సి.హెచ్.బేబి కమల**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం యం.ఎస్.యం. ప్రాంతీయ అసుపత్రి, నందు పి.పి.పి. విదానములో నడపబడుచున్న అపోలో డయాలసిస్ విభాగములో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేయుచున్న ముప్పిడి. సుధాకర్,డయాలసిస్ టెక్నిషియన్ ఈనెల 18వ తేదీన సాయంత్రం సుమారు 5 గం.లకు డయాలసిస్ సెంటర్ ఆర్.ఓ.ప్లాంట్ నందు ఉరివేసుకుని అత్మహత్య చేసుకున్నట్లు అసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది గుర్తించి తనకు తెలియజేసారని మెడికల్ సూపరింటెండెంట్ సి.హెచ్. బేబి కమల ఒక ప్రకటనలో తెలియజేసారు.తాను వెంటనే స్పందించి ఈ విషయమును పోలీస్ వారికి, జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.పోలీసు. వారు ఘటనా స్థలమును పరిశీలించారని, విచారణ జరుపుతున్నారన్నారు.ముప్పిడి.సుధాకర్ పై డయాలసిస్ సేవలు పొందుచున్న రోగి పలుమార్లు ఫిర్యాదు చేసారని,ముప్పిడి. సుధాకర్ ప్రభుత్వ ఉద్యోగి కానందున ఈ విషయం అపోలో డయాలసిస్ యాజమాన్యమునకు తెలియపరచడం జరిగిందని డా.బేబీ కమల తెలియజేసారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై కేసులు నమోదు

మొదటిపేజి తరువాయి

కూడా బలి తీసుకోవడమే అన్నారు. క్షణికా నందం కోసం చేసే ఇటువంటి పనులు కుటుంబాలను రోడ్డున పడేస్తాయి."రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిఎల్ ఓగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్వాతికి అవార్డు



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** బిఎల్ వో గా ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీ. నర్సాపురం మండలం వెలగపాడు పంచాయతీ సచివాలయ ఉద్యోగిని సరిపల్లి స్వాతి బెస్ట్ ఎలక్ట్రోల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 25న అవార్డును విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆమెకు అవార్డు అందజేస్తారని తహసిల్దార్ సత్య సాయి బాబా తెలిపారు.అవార్డుకి ఎంపికైన స్వాతిని పలువురు సచివాలయ సిబ్బంది ,బిఎల్ఓలు అభినందించారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే బడేటి పరామర్శ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 5వ డివిజన్ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్త కె.కనకరాజు ఇటీవల స్వర్గస్తులైన కారణంగా వారి కుటుంబన్ని కలిసి వారికి మనోధైర్యం తెలియజేసి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ దాసరి ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో పన్నులు వసూళ్ళు వేగవంతం చేయాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అన్ని రకాల పన్నులు వసూళ్ళు ను గ్రామ కార్యదర్శులు వేగవంతం చేయాలని మండల డిప్యూటీ ఎంపీడివో (ఈఓపిఆర్డి) వల్లభు రాంబాబు అన్నారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం హాల్లో మండలం లోని 18 గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిపారు. ఆయా గ్రామపంచాయతీల పరిధిలో పి.జె.ఆర్. ఎస్. పనులు, గుర్తించిన ఆక్రమణలు, పనులు,పనేత రములు, పన్నుల వసూళ్ళు వంటి విషయాలపై కార్యదర్శులకు ఆయన వివరించారు.

## ప్రముఖ కవి సూర్య కుమార్‌కు జాతీయ ప్రతిభా పురస్కారం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లు శంభుని పేటకు చెందిన ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత అయిన కొల్లాబత్తుల సూర్య కుమార్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. శ్రీశ్రీ కళావేదిక, ప్రపంచ తెలుగు సంస్కృత కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు రైటర్స్ అకాడమమి, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, కళారత్న కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో ఈ నెల 21న విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో ప్రాచీన కవుల వారసులచే నిర్వహించనున్న సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం నుంచి ఆహ్వానం అందినట్లు సూర్య కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భం గా పలువురు సూర్య కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ప్రతి అర్జీని ఛాలెంజీగా తీసుకుని పరిష్కరించాలి

మొదటిపేజి తరువాయి

– అందిన అర్జీలలో కొన్ని –నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామ నివాసి శేషాపు రాంబాబు కాలనీ రహదారిని ఆక్రమించుకున్నారు.ఆక్రమణలు తొలగించి సీసీ రహదారిగా నిర్మాణ చెయ్యాలని కోరారు, దెందులూరు మండలం దెందులూరు గ్రామానికి చెందిన జ్యోసుల చంద్రశేఖర్ పశువుల కొరకు జిల్లాలో ఒక అంబులెన్స్ ఏర్పాటు చెయ్యాలని కోరారు, ఏలూరు మండలం శాంతినగర్ నివాసి యర్రమిల్లి అచ్యుత రామారావు గతంలో ధాన్యాన్ని తోలినాను. కాస్త కిరాయి ఇప్పించాలని కోరారు, కామవరపుకోట మండలం బిసికాలనీ చెందిన మిడత నాగరాజు నా స్థలం ఆక్రమించుకున్నారు, పైగా దౌర్జన్యం చేస్తున్నారు విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా అర్జీదారుల వద్దకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీల రిజిస్ట్రేషన్ సిబ్బంది వద్దకు వెళ్లి ఆర్జీలో సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ పరిశీలించారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

మొదటిపేజి తరువాయి

అన్ని రికార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

**– దివ్యాంగుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి –**

వివిధ ప్రాంతాల నుండి జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న దివ్యాంగులు వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి ఆప్యాయంగా ప్రేమతో పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

దివ్యాంగులలో కొందరు కొత్తగా పెన్షన్ మంజూరు కావడంలేదని,ప్రస్తుతం పొందు తున్న పెన్షన్ రూ.6వేల నుండి రూ.15 వేలకు పెంచుతూ మంజూరు చేయాలని, దివ్యాంగత్వం లెక్కింపుకు కొన్ని పరీక్షలు జిల్లాలో చేయడం లేదని ఏలూరు జిల్లాలో కూడా ప్రస్తుతం చేయడం లేదని, విజయవాడ, గుంటూరు జిల్లాకు వెళ్తే పరీక్ష చేయడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది.దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కొత్త పింఛన్లు, పింఛన్లు పెంపు ప్రభుత్వ అనుమతి వచ్చిన తర్వాత పరిష్కరించడం జరుగుతుందన్నారు. దివ్యాంగత్వం లెక్కింపు పరీక్షలకు జిల్లాలో ఉన్న వారిని గుర్తించి స్లాట్ తీసుకుని, ఒక వాహనం ద్వారా వారిని వేరే జిల్లాకు పంపి పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని డి సి హెచ్ ఎస్,డిఆర్‌డిఎపిడిలను ఆదేశించారు.

– అర్జీలలో కొన్ని ఫిర్యాదులు – అత్తిలి మండలం ఉనికిలి గ్రామం నుండి కె .భాగ్యలక్ష్మి, కె.రామలింగేశ్వరరావు అర్జీ సమర్పిస్తూ రీ సర్వే నెం200–1 నందు 1–04 సెంట్లు భూమికి గాను వెబ్ ల్యాండ్ యందు 84 సెంట్లు భూమి మాత్రమే నమోదయిందని, కొలతలు కొలిపించి 1–04 సెంట్లు భూమికి హద్దులు చూపించాలని కోరారు. కాళ్ల మండలం పెదమిరం గ్రామంలో ఆరచవతీతీచస్ నెంబర్ 471లో రెండు ఎకరముల పొలము ఉందని, రీసర్వే సమయంలో మాకు ఎటువంటి సమాచారం లేకుండా జాయింట్ ఎల్ పి ఎం కేటాయించారని, వేరుచేసి సింగిల్ ఎల్ పి ఎం కేటాయించాలని మంతెన శ్రీనివాసరాజు అర్జీ సమర్పించారు.తణుకు మండలం, వేల్పూరు గ్రామం నుండి గుడి ఈశ్వరమ్మ 53 సంవత్సరములు తనకు శాశ్వత వికలాంగత్వం ఉండటం వలన ఎటువంటి పని చేసుకోలేక పోతున్నానని, జీవనోపాధి లేక అనారోగ్యంతో బాధపడుతున్నానని, ప్రభుత్వం వికలాంగులు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. భీమవరం మున్సిపాలిటీ 23 వ వార్డుకు చెందిన శివకవి సాంబమూర్తి తన భార్య శివ కవికృష్ణకుమారి 58 సంవత్సరాలు దీర్ఘకాలికంగా అంగవైకల్యంతో బాధపడుతున్నానని, గతంలో పెన్షన్ వచ్చేదని కరెంటు బిల్లు ఎక్కువ వచ్చినదని పెన్షన్ నిలుపుదల చేశారన్నారు. ఆదాయం ఏమీ లేదని,పరిశీలన చేసి పెన్షన్ వచ్చేలా చేయాలని కోరారు. ఆచంట మండలం శేషమ్మ చెరువు గ్రామం నుండి మన్నే సుభద్ర సమర్పిస్తూ,మా సరిహద్దు భూమిలో ప్రభుత్వం అనుమతులు లేకుండా రొయ్యల చెరువు సాగు చేస్తున్నారని దాని కారణంగా మా పంట నష్టపోతున్నాము చర్యలు తీసుకుని పంట నష్టము జరగకుండా చూడాలని కోరారు. వీరవాసరం మండలం పంజా వేమవరం గ్రామానికి చెందిన బోడపాటి సతీష్ అర్జీ సమర్పిస్తూ,గ్రామంలో పక్క డ్రైన్ లేకపోవడం వలన మురుగునీరు పారుదల లేక ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్నామని పక్కా డ్రైవ్ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వృద్ధుల సంక్షేమ అప్పిల్లేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిన మోడీ ప్రభుత్వం



– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్ విమర్శ

**మండవల్లి ,మేజర్ న్యూస్:** కేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి, విబి–జి రామ్ జి 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకువచ్చి పని హక్కును రద్దుచేసి పేదల కడుపు కొట్టిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్ విమర్శించారు.ఉపాధి హామీ చట్టం రక్షణకు సిపిఎం చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండవల్లి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ విబిజి రామ్ జి చట్టం పూర్తిగా గ్రామీణ పేదలకు వ్యతిరేకమైనదని చెప్పారు. ఉపాధిని ఒక హక్కుగా కాకుండా ప్రభుత్వాల ప్రాయోజత పథకంగా కేంద్రం మార్చి వేసిందన్నారు. గత చట్టంలో ఉండే 90 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా నిధులను 60 శాతానికి కుదించిందని, 10 శాతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాల వాటాను 40 శాతానికి పెంచారని చెప్పారు. ఉపాధి పొందేందుకు గ్రామీణ పేదలకు ఉన్న హక్కును హరించి వేసి ఉపాధి హామీని ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కింద మార్చి వేయడం దారుణం మని విమర్శించారు.మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రామ్ జి పేరు మార్చడమే కాదని, మొత్తం చట్టం సారాన్ని నిర్వీర్యం చేసి పేద ప్రజల ఉపాధికే ఎసరు పెట్టిందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు ప్రారంభం



– సేవలు వినియోగించుకోవాలి : వెటర్నరీ ఏడీ సాయి రమేష్

**భీమడోలు,మేజర్ న్యూస్:** ప్రభుత్వం చేపట్టిన ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాల సేవలను పాడి రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని భీమడోలు సబ్ డివిజన్ వెటర్నరీ ఏడీ డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ అన్నారు.సబ్ డివిజన్ వ్యాప్తంగా నేటి నుంచి ఈనెల 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలను సోమవారం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరాల్లో పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందులు, వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలపై, పశుభీమా పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితే పాడి ఉత్పత్తి పెరిగి రైతులకు ఆర్థిక లాభాలు చేకూరుతాయని వివరించారు. భీమడోలు సబ్ డివిజన్ పరిధిలోని ఉంగుటూరు, నిడమర్రు, భీమడోలు, ద్వారకాతిరుమల మండలాల పరిధిలోని పది పశు వైద్యశాలలు,4 ఆర్ఎల్ఎలలో, 65 ఆర్ఎస్కెలలో పశు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా సబ్ డివిజన్ పరిధిలోని పలు జాతులు పశువుల సెన్సెక్స్ ను ఏడీ సాయిరమేష్ వివరించారు.

## గుత్తులవారిపాలెంకి చెందిన వ్యక్తి అనుమానాస్పద మృతి



**ఉండి,మేజర్ న్యూస్:** అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉండి గ్రామంలో కలకలం రేపింది దీనికి సంబంధించి స్థానిక పోలీసులు అందించిన వివరాలు ప్రకారం ఉండి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న పొలంలో నిర్జీవంగా ఉన్న వ్యక్తి మృతదేహాం కనపడడంతో స్థానిక రైతు రాంబాబు ఉండి పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, వెంటనే అక్కడికి పోలీస్ యంత్రాంగం వెళ్లి చూడగా ఒక వ్యక్తి మృతి చెంది ఉన్నాడని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పాలకోడేరు మండలం గుత్తులవారిపాలెం గ్రామానికి చెందిన దొంగ సుబ్బారావు (50)గా గుర్తించారు ఆ వ్యక్తి ఈ ప్రాంతానికి ఎందుకు వచ్చాడో తెలియరాలేదని,వ్యక్తి మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ నశీరుల్లా తెలిపారు.

# పుప్పాల కుటుంబం సేవలు ప్రశంసనీయం : డాక్టర్ రాజ్యలక్ష్మి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంబర్ మన్నార్ స్వామి వారి దేవస్థానం వంశపారపర్యం ధర్మకర్త, విశ్రాంత రైల్వే అధికారి స్వర్గీయ పుప్పాల పానకాలరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చేపట్టిన సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక 6వ వార్డులోని పానకాలరావు నివాసం లో ఏర్పాటు చేసిన సంవత్సరీక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పానకాలరావు 103 సంవత్సరాలు జీవించి ఎంతోమందికి సహాయపడ్డారన్నారు. ఆయన మరణానంతరం గడచిన ఏడాది కాలంలో వారి కుటుంబ సభ్యులు లక్షలాది రూపాయల వ్యయంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. అనాధలకు, వృద్ధులకు, పేదలకు నిత్యావసరాలు, వస్త్రాలు పంపిణీ హెచ్ఐవి సోకిన చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ, సర్వైకల్ క్యాన్సర్ గుర్తించిన పదిమందికి వ్యాక్సిన్ డోసులు,స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులకు బహుమతులు తదితర 105సేవా కార్యక్రమాలను కుటుంబ సభ్యులు, యునైటెడ్ కాపు వనిత క్లబ్, లైన్స్ క్లబ్ ల సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని ఆమె అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సేవా కార్యక్రమాలను ముమ్మరం చేసి మరింత మందికి ఆదర్శనీయులు కావాలని రాజ్యలక్ష్మి పుప్పాల కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పొన్నాడ సుబ్రహ్మణ్యం,పద్మావతి, గంటా భాస్కరరావు, ఝాన్సీ, కమ్మిలి మురళి, పుప్పాల ఉషాకమల, పుప్పాల సోదరీ సోదరీమణులు,పలువురు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలతో సామాన్యులకు ఉపయోగం : ఎస్ఐ డి.రామకృష్ణ



**చాట్రాయి,మేజర్ న్యూస్:** గామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సామాన్య ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుందని చాట్రాయి ఎస్సై డి రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కోటపాడులో శివాలయం భక్త బృందం ,సహాయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమ ఆస్పత్రి వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ, స్వచ్ఛంద సంస్థలు సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ నవ్య ఆధ్వర్యంలో 82 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 19 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా గురువారం ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఆశ్రమ ఆస్పత్రి పిఆర్వో సురేష్ తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు, కుమ్మరికుంట భాస్కరరావు, మోదుగుమూడి ధర్మారావు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గొట్టుముక్కల భాస్కరరాజు వితరణతో వయోవృద్ధులకు రగ్గులు పంపిణీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానానిక 4వ వార్డు ఇందిరా నగర్ కాలనీ లోని సీతారామాంజనేయ స్వామి వారి దివ్య సన్నిధిలో వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆలయ నిర్మాణ కర్త,4వ వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ నిర్వహణలో వారధి ఆధ్వర్యంలో సోమవారం గోకుల తిరుమల పారిజాత గిరి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల భాస్కరరాజు జన్మదిన సందర్భంగా వారి వ్యక్తిగత వితరణతో వయోవృద్ధులకు రగ్గులు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు అర్జుల మురళీకృష్ణ పంపిణీ ప్రారంభిస్తూ భాస్కరరాజు జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నందుకు అభినందించారు. వలవల తాతాజీ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.కౌన్సిలర్ వలువల తాతాజీ, కె.ఎల్.ఎన్ ధనకుమార్ దాత భాస్కర రాజుకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వలవల మేరీ సుశీల,రెబ్బ రంగమ్మ,బసవరాజు, వేణు,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో వెంచేసియున్నా శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారము శివనామస్మరణతో 7 మారేడు దళములతో 7వారములు సప్త ప్రదక్షణములలో సుమారు 200 మంది భక్తులు పాల్గొని శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారిని దర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు భక్తులకు క్యూ లైన్స్ లో వెళ్ళుటకు తగు ఏర్పాట్లు చేశారు. రాత్రి 7 గం.లకు దూప సేవ రాత్రి 7.30 గం.నిం.లకు పంచ హారతులు సేవ జరిగింది. ఆలయ సూపరింటెండెంట్ పి.వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల నిర్వహణ అందరికీ సాధ్యం కాదు





**– కొత్తపల్లి సోదరులను అభినందించిన జిల్లా ఎస్పీ నయీం**

**– మొదటి బహుమతి గెలుచుకున్న సికింద్రాబాద్ రైల్వే నాగపూర్ జట్టు**

**నరసాపురం,మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం అందరికీ సాధ్యం కాదని, ఆర్థిక భారంతో పాటు అనేక రకాల ఇబ్బందులు ఎవరికోవాల్సి ఉంటుందని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. ఈనెల 14 నుండి శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలు ఆదివారం రాత్రి ముగిసాయి. బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం లో 38 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ ఎంతో ప్రయాసపడి ఈ పోటీలు నిర్వహిస్తున్నారని వారిని ప్రశంసించారు. ఫైనల్ మ్యాచ్ను సుబ్బారాయుడుతో కలిసి ఆయన తిలకించారు. ఉత్తర ప్రదేశ్, కేరళ, కర్ణాటక, రాజస్థాన్,ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ తదితర రాష్ట్రాలకు చెందిన మెన్, ఉమెన్ జట్లు ఈ తీర ప్రాంతానికి రావటం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఫైనల్ మ్యాచ్లో మొదటి బహుమతిని సికింద్రాబాద్ రైల్వే నాగపూర్ జట్టు గెలుపొందింది.

రెండో స్థానాన్ని ఎస్ డి స్పోర్ట్స్ క్లబ్ హర్యానా, మూడవ స్థానాన్ని సిఆర్పిఎఫ్ ఢిల్లీ జట్లు గెలుపొందాయి. మహిళా విభాగంలో మొదటి బహుమతుని సిఆర్పిఎఫ్ ఢిల్లీ, రెండో బహుమతి హిమాచల్ ప్రదేశ్, మూడో బహుమతి హర్యానా జట్లు గెలుపొందాయి.

మొదటి బహుమతి జట్లకు 2లక్షలు, షీల్డ్, 2వ బహుమతిగా రూ.లక్ష రూపాయలు సీల్డ్,3వ బహుమతిగా 75 వేల రూపాయలు,4వ బహుమతిగా 50వేల రూపాయలతో పాటు సీల్డను ఎస్పి,సుబ్బారాయుడు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు,కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల వెంకయ్య, సీఐలు యాదగిరి, దుర్గాప్రసాద్, గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామదర్శిని ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**



**అత్తిలి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామదర్శిని కార్యక్రమం ద్వారా త్వరితగతిన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. సోమవారం అత్తిలి మండలం వరిఘేడు గ్రామంలో నిర్వహించిన గ్రామదర్శిని కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు ముఖ్యంగా అయ్యప్ప నగర్ కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కారానికి ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న విధానం అడిగి తెలుసుకుని అర్హత ఉండి సంక్షేమం అందని వారికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో 50 మందికి పెన్షన్లు మంజూరు అయిందని త్వరలోనే వారికి పెన్షన్లు అందిస్తామని చెప్పారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తలు తయారు చేసే లక్ష్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగి వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశాలు

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరం నందు సోమవారం యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆరచవతీతీచ బి.శివన్నారాయణ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యోగి వేమన తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధమైన తత్త్వకవి అని అన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలను ఖండిస్తూ సమానత్వం నైతికత, మానవ విలువలను తన పద్యాల ద్వారా ప్రజలకు అందించిన మహనీయుడు యోగి వేమన అన్నారు. ఆయన 17వ శతాబ్దానికి చెందినవాడిగా భావిస్తారని, సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు భాషలో లోతైన తాత్విక భావాలను చెప్పిన గొప్ప కవి యోగి వేమన అని పేర్కొన్నారు. మొదట ఆయన సాధారణ జీవితాన్ని గడిపినా, ఆధ్యాత్మిక మార్గాన్ని ఆశ్రయించిన తర్వాత యోగిగా మారారని, కులభేదం, మూడనమ్మకాలు, ఆడంబరాలు, అజ్ఞానం వంటి వాటిని ఆయన తీవ్రంగా విమర్శించారన్నారు. వేమన రాసిన పద్యాలు ఎక్కువగా వేమన శతకముగా ప్రసిద్ధి చెందాయని, ఈ



పద్యాలు నైతిక విలువలు, సమానత్వం, సత్యం, ఆత్మజ్ఞానం, మానవత్వం వంటి అంశాలను ప్రబోధిస్తాయని,ఆయన చెప్పిన బోధనలు నేటికీ ప్రజల్లో మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి,డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.లోకమాన్, ప్రోటోకాల్ సెక్షన్ డిప్యూటీ తహసిల్దార్ మద్రాపు సన్యాసిరావు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది,

# ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి - హత్యా రాజకీయాలు చేస్తున్న వైసీపీ

**– రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు ఆరోపణ**



**నరసాపురం,మేజర్న్యూస్ :** గడచిన సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలంతా ఆనందోహ ఉత్సాహాల మధ్య కుటుంబ సమేతంగా జరుపుకుంటే వైసీపీ నేతలు మాత్రం హత్య రాజకీయాలను ప్రోత్సహించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ఆరోపించారు. సోమవారం నరసాపురంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.తుని నియోజకవర్గ కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన బీసీ నేత లాలం బంగారయ్యను కిరాతకంగా హత్య చేశారన్నారు.వైసీపీ పార్టీకి అధికారం లేకపోవడంతో జీర్ణించుకోలేని ఆ పార్టీ నాయకులు విధ్వంసాలు చేసేందుకు పూను కుంటున్నారన్నారు.వైసీపీ పాలనలో బీసీలకు రాజ్యాంగం కల్పించిన 34శాతం రిజర్వేషన్లలో కోత విధించడం వల్ల 16,800 మంది స్థానిక సంస్థల్లో పదవులను కోల్పోయారన్నారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం నిర్దేశించినబీసీ సబ్ ప్లాన్ నిధులురూ లక్ష కోట్లు దారి మళ్ళించారన్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా ప్రొద్దుటూరులో చేనేత నాయకులు నందం సుబ్బయ్యను, అమర్నాథ్ గౌడును నడిరోడ్డుపై హత్య చేశారన్నారు. ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం వైసిపి పాలనలో 188 మంది ఎస్సీలను హత్య చేశారని, ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన అనేకమంది బీసీ నాయకులను హతమార్చారని పెద్దిరాజు అన్నారు.

# 25 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** మండలంలోని వడాలి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదినేపల్లి పశు సంవర్ధక శాఖ అధికారి క్రాంతి కుమార్,ఏహెచ్ఎలు సాయి కృష్ణ ,వాసు,నారాయణ,సిబ్బంది 25 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. నట్టల మందులు , మినరల్ మిక్సర్ ,ఎదకు రాని పశువులకు చికిత్స,మేకలకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు, సహాయ సంచాలకులు డి.వి వరప్రసాద్ , పాలకేంద్రం అధ్యక్షులు ఈడే బాబూజీ , రైతులు పాల్గొన్నారు.

# పుష్కలంగా యూరియా నిల్వలు

**: ఏఓ శ్రీనివాస్**



**ఉండి,మేజర్ న్యూస్:** ప్రస్తుత సీజన్లో రైతులకు అవసరమైన యూరియా నిల్వలు మండలంలో పుష్కలంగా ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని యూరియా అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నిమ్మల శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న నాలుగు సొసైటీలలో, 10 దుకాణాలలో సుమారు 300 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత దుకాణాలకు వెళ్లాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ వినియోగం మేర మాత్రమే యూరియా ఉపయోగించాలని అన్నారు.

రైతులకు ఏదైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తమ సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి




– కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి

భీమవరం,మేజర్ న్యూస్ :. జిల్లా కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం పీజీఆరచవతీతీచస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ పెరేడ్ మైదానంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఏర్పాట్లు ముందుగా చేపట్టాలన్నారు. వేదికను సుందరంగా అలంకరించాలని, సీటింగ్ ఏర్పాటులు చేయాలన్నారు. ప్రోటోకాల్ విధిగా పాటించాలని, విఐపి లకు ఆహ్వాన పత్రాలను ముందుగా అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులతో జాతీయ సమైక్యత చాటి చెప్పే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వేడుకలు జరిగే ప్రాంతమంతా పారిశుధ్యం సక్రమంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. వచ్చిన వారందరికీ మంచినీటి సదుపాయం, విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అవార్డులు అందుకునే వారి జాబితా సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరేట్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై దోసిరెడ్డి,డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, కలెక్టరేట్ ఏవో ఎన్. వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 21,92,999ల సీఎం సహాయనిధి అందజేసిన ఎమ్మెల్యే ' బొలిశెట్టి '




తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ ఆరోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి సకాలంలో వైద్య సహాయం అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. 44 మంది లబ్ధిదారులకు రూ. 21,92,999 విలువైన చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య సహాయం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందరూ రుణపడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వంలో నెలలకొద్దీ వేచి ఉండవలసి వచ్చేదని అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిందని, ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్ము నెల రోజుల లోపే అందే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ పవన్ కళ్యాణ్ గతంలో ఏ నాయకుడు చేయని విధంగా మారుమూల ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో సైతం పర్యటించి అక్కడి ప్రజల బాగోగులు తెలుసుకుని, మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి, అడప ప్రసాద్, రమేష్, కిలపర్తి వెంకట్రావు,పట్నాల రాంపండు,మద్దిపాటి ధర్మేంద్ర, జనసేన, టిడిపి, బిజెపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆకుకూరల వ్యాపారి గంగన్నదొర కు జేపీ యూత్ ఆర్థిక సహాయం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం జె పి సెంటర్ లో ఆకుకూరల చేసుకుని జీవిస్తున్న వృద్ధుడైన సంభాని గంగన్నదొర పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని సోమవారం అతనికి జయప్రకాష్ అసోసియేషన్ సభ్యులు రూ.5వేలు వైద్య ఖర్చులు నిమిత్తం అందజేశారు.

స్థానిక బుట్టాయిగూడెం రోడ్ లో ఉంటున్న గంగన్నదొర ఇంటికి వెళ్ళి అతడిని జేపీ యూత్ వారు పరామర్శించారు. గంగన్నదొర త్వరగా కోలుకోవాలని ఏ విధమైన అవసరం ఉన్న జెపి యూత్ వారిని సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జెపి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పొదిలి ఫణీశ్వర శర్మ,షేక్ ముస్తఫా,కొండేటి నాగు,షేక్ అబ్దుల్ వహాబ్, భద్రాచలం జ్యోతి కుమార్, కలవగుంటి నాగరాజు, తానిగడప సుమలత, ఈర్ని శ్రీరామ్, పాకనాటి కాశీ తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను తన పద్యాలతో పారదోలిన వేమన




– ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి

ఏలూరు,మేజర్ న్యూస్ : సమాజంలో కులమత బేధాలు,మూఢనమ్మకాలను తన పద్యాలతో పారద్రోలేందుకు యోగి వేమన కృషి చేసారని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు.స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా యోగివేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యోగివేమన గొప్ప సంఘ సంస్కర్త అని,తేట తెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో వేమన శతకాల ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన ప్రజాకవి యోగివేమన అని అన్నారు. ఆయన చెప్పిన నీతి సూత్రాలు ప్రస్తుత సమాజంలోని యువతకు ఎంతో అనుసరణీయం అన్నారు.

కార్యక్రమంలో డిపిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ,సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు,బి.సి.కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పలత,జిల్లా బిసి సంక్షేమ అధికారి ఆర్.వి.నాగరాణి,ఐసిడిఎస్ పిడి శారద,కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, పర్యాటక శాఖ మేనేజరు పట్టాభి,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న విప్ నాయకర్



మొగల్తూరు, మేజర్ న్యూస్: మండలంలోని కాళీపట్నం ఈస్ట్ గ్రామంలో సోమవారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.8 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు,విబి-జి (రామ్-జి) నిధుల నుండి రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ నిర్మాణానికి, రూ.10 లక్షలతో చేపట్టనున్న స్మశానవాటిక ఆధునీకరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేకూరుస్తున్నాయని, మౌలిక వసతుల కల్పనతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళీపట్నం ఈస్ట్ గ్రామ సర్పంచ్ మేడిది సౌజన్య ప్రభాకర్, మొగల్తూరు మండల అధ్యక్షులు కొల్లాటి గోపి, నరసాపురం మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, మేడిది బాబ్జి, నిప్పులేటి తారకరామారావు, గట్టెం శ్రీను, వలవల నాని, బందేల రవీంద్ర, రంగిశెట్టి శ్రీను,బాలం దాసు,రంగిశెట్టి శ్రీరాములు,తణుకుల మురళి,అర్జున్,వట్టిప్రోలు సతీష్,అడ్డాల సూరిబాబు,అడ్డాల ఏడుకొండలు, దొంగ సత్యనారాయణ, కోపనాతి కృష్ణ, దూలం నాగరాజు, రేవు అచ్చియ్య, ఇంటి రఘురామయ్య, తణుకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ నూకాలమ్మ దేవస్థానంలో పంచామృత అభిషేకాలు



జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారు సోమవారం విశేషా అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు),ఆలయ కమిటీ చైర్మన్ రొంగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా జరుగుతున్నాయి. ఆలయ కళ్యాణ వేదిక వద్ద శ్రీ నర్మదా అమృత బాణ లింగేశ్వర స్వామి పంచలోహ ఉత్సవ లింగానికి పంచామృత అభిషేకాలు సోమవారం సందర్భంగా అర్చక స్వాములు నిర్వహించారు. ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఆలయంలో గల 496 అడుగుల ఏకశిల ధ్వజస్తంభం వద్ద రథ సప్తమి పురస్కరించుకొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నానని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిటికెన రాంబాబు,తుమ్మలపల్లి వెంకటరమణ,శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఈ - పంట నమోదు చేయించుకోవాలి : ఏవో శివశంకర్



చాట్రాయి మేజర్ న్యూస్ రబీ సీజన్లో మొక్కజొన్న, వరి పంట వేసిన రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బండారు శివశంకర్ సూచించారు. సోమవారం మండలంలోని పలు మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలలో ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. మండలంలో సొసైటీల నందు 135 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ఎరువుల దుకాణాల నందు 100 మెట్రిక్ టన్నులు యూరియా అందు బాటులో ఉందన్నారు.యూరియా కృత్రిమ కొరత సృష్టించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పంట నమోదు ద్వారా రైతులకు ప్రభుత్వం అందించే మద్దతు ధర లభించడంతోపాటు, పంట రుణాలు, పంట నష్టపరిహారం, కొనుగోలు ప్రాధాన్యత విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుందని ఏవో తెలిపారు. చాట్రాయిలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

# పోలీసుల ఫిర్యాదుల పరిష్కార వేదికలో 35 ఫిర్యాదులు



– పరిష్కారానికి జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రజల సమస్యలపరిష్కారవేదిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్, ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా"పేపర్ లెస్"పద్ధతిలో నిర్వహించారు.ప్రజలు తమవిలువైన సమయాన్ని,డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్–డివిజన్,సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునే వారు https://meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను ఉపయోగించు కోవచ్చని సూచించారు.ఫిర్యాదులస్థితిని తెలుసు కోవడానికి 1100 టోల్–ఫ్రీ నెంబర్‌ను సంప్రదించ వచ్చని తెలియజేశారు. మొత్తం 35 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు,మోస పూరితలావా దేవీలకు సంబంధించిన ఎక్కవ పిర్యాదులు అందినవి, ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించ వలసినదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు.

## ఆంజనేయ స్వామి దేవాలయాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు

– ఒక వ్యక్తి ప్రోద్బలంతోనే ఆలయం బయట భజన చేసాం



**తణుకు,మేజర్ న్యూస్ :** తణుకు లోని సీతారామాంజనేయ స్వామి వారి ఆలయం తలుపులు మూసివేత వ్యవహారం రాజకీయంలోకి లాగవద్దని భజన మండలి మహిళా సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆంజనేయ స్వామి దేవాలయంలోకి మహిళల ప్రవేశాన్ని నిరాకరిస్తూ తలుపులు మూసివేసిన ఘటనపై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను మహిళ సభ్యులు ఖండించారు. ఈ మేరకు సోమవారం కూటమి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆదివారం మౌని అమావాస్య కారణంగా దేవాలయం తలుపులు మూసివేసారనే విషయం తెలియని తాము భజన చేసుకునేందుకు వెళ్ళమని చెప్పారు. తలుపులు మూసివేసిన విషయం తెలుసుకొని అక్కడే నుంచుని ఉండగా ఒక వ్యక్తి వచ్చి రోడ్డు పైనే భజన చేయాలని తమను ప్రోద్బలం చేశారని ఆరోపించారు. విషయం తెలియని తాము అక్కడే భజన చేశామని దీన్ని తమకు తెలియకుండానే వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ఆలయం పాలకవర్గానికి ఎలాంటి సంబంధం లేదని రాజకీయ దురుద్దేశంతోనే కొందరు వైసీపీ నేతలు బురద జలుతున్నారని ఆరోపించారు. ఒక వ్యక్తి వచ్చి తమతో భజన చేయించిన దృశ్యాలను సిసి ఫుటేజీ ద్వారా మీడియాకు చూపించారు ఈ కార్యక్రమంలో భజన మండలి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన కల్పించాలి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించాలని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

సోమవారం మండల కేంద్రం జీలుగుమిల్లి వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై (ఫార్మర్ మాస్టర్ ట్రైనింగ్) డ్వాక్రా వివో ఏలకు, రైతు సేవ కేంద్రం సిబ్బందికి అవగాహన సదస్సు సోమవారం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయ సాగు విస్తరణ, ఘనామృతం, జీవామృతాలు,కషాయాలు తయారీ,ప్రకృతి వ్యవసాయం వల్ల జరిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ హుస్సేన్, ఎంటిఎల్ మిను మాధుర్య, బుర్రి నాగేశ్వరరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి





– ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలి

– ప్రతీ పరీక్ష హాలులో సిసి కెమెరాలతో నిఘా – కంట్రోల్ రూమ్.ఫోన్ 08812 230197

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ఇంటర్ పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని 130 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు పరీక్షలకు 34,615 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల హాల్స్ లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటుచేయాలన్నారు. పరీక్షల తేదీలలో విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షా అనంతరం తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేలా విద్యార్థుల సంఖ్యలకు అనుగుణం పరీక్ష సమయాలలో అదనంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ 08812–230197 ఫోన్ నెంబరుతో ఏర్పాటు చేశారన్నారు.

ప్రాక్టికల్స్.థీయరీ పరీక్షలకు ఫ్లైయింగ్ స్కాడ్లు, సిట్టింగ్ స్కాడ్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్లను ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష ముగిసేవరకు ఆయా షాపులను మూసి వుంచాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి, డిఎం అండ్ హెచ్ఓ డా.పి.జే.అమృతం, డ్వామా పీడీ సుబ్బారావు, డిపిఓ కె.అనురాధ,ఆర్ఐఓ పి.యోహాను, ఆర్టీసీ ఆర్ఎం షబ్నం,వయోజన విద్యాశాఖ డిడి ప్రభాకర్, ఏలూరు నగరపాలక సంస్థ మేనేజర్ మూర్తి,జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రభుతులు పాల్గొన్నారు.

## కారు బోల్తా పడి తల్లి మృతి - కుమారుడికి తీవ్ర గాయాలు





**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం నడిపల్లి వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న తల్లి ఘటన స్థలంలోనే మృతి చెందగా కుమారుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఏలూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## లక్ష్మణేశ్వరంలో నిబంధనల ప్రకారం డ్రైన్ నిర్మించాలి

– ఆర్డీవో దాసిరాజుకు స్థానికుల వినతి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామంలో నిర్మిస్తున్న డ్రైనేజీ విషయంలో స్థానికులకు పలు అనుమానాలు ఉన్నాయని, వాటన్నింటినీ నివృత్తి చేసి రెవెన్యూ అధికారులు సర్వే చేసి పారదర్శకంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మించాలని ఆ గ్రామస్తులు సోమవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో దాసిరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి నరేంద్ర మాట్లాడుతూలక్ష్మణేశ్వరశీ గ్రామంలో గొల్లలవంతెన–ముస్కెపాలెం–చాగంటి వారి మేరక వరకు ప్రతిపాదిత డ్రైనేజీ నిర్మాణాన్ని గ్రామ అభివృద్ధి దృష్ట్యా గ్రామస్తులు స్వాగతిస్తున్నారు. రోడ్డుపక్కన ఉన్న గృహ యజమానులను సంప్రదించకుండా, వారి సమక్షంలో సర్వే నిర్వహించకుండా నిర్మాణాన్ని సమంజసం కాదని ఆయన ఆర్డీవోకు వివరించారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం చాలా అవసరమని, పారదర్శకంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోచాగంటి మల్లికార్జున రావు,అందే సత్తిబాబు, ముత్యాల హరిబాబు,బొలిశెట్టి వంశీ,బొలిశెట్టి నాయుడు, మానెంపల్లి నాయుడు, చాగంటి కిషోర్, బల్ల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంతతి బాలికను దత్తత తీసుకోవటం అభినందనీయం

– జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** విదేశీయులు భారతీయ సంతతినీ ప్రత్యేక అవసరాలు కలిగిన బాలికను దత్తత తీసుకోవటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. శిశు గృహ లో ఆశ్రయం పొందిన బేబీ ప్రజ్వల అనే 18నెలల వయసు కలిగిన ప్రత్యేక అవసరాలు కలిగిన బాలికను స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బేబీని దత్తత అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కార వారి విదేశీ దత్తత నియమ నిబంధనలు ప్రకారం అన్ని విధానాలు అమలు పరచి అమెరికాలో నివసిస్తున్న రాయ్ సామ్యూల్ బెంజమిన్,లోరీ యన్ బెంజమిన్ దంపతులు రిజర్వ్ చేసుకుని సంబంధిత డాక్యుమెంట్స్ అన్నింటిని సమర్పించిన అనంతరం పరిశీలించి బేబీని దత్తత అందించడం జరిగిందన్నారు. బాలిక ప్రత్యేక అవసరాలు కలిగిన బాలిక కావున తల్లిదండ్రులు బాలికను జాగ్రత్తగా చూసుకోవాలని సరయిన వైద్య పరీక్షలు సమయానికి చికిత్స అందించాలన్నారు. తదుపరి చర్యలులో భాగంగా పాస్పోర్ట్ చేయించటం,వైద్య పరీక్షలు నిర్వహించటం, వీసా ప్రాసెస్ చేయటం తదుపరి చర్యలు అని జాగ్రత్తగా చెయ్యాలని జిల్లా బాలల సంరక్షణ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ సాధికారిత అధికారి జూ.శారదా,జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్య చక్ర వేణి ,శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలపై పెత్తందారీ దురహంకార చర్య అమానవీయం

**- భీమవరంలో ప్రజాసంఘాల నిరసన**



**భీమవరం,మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కంకిపాడు మండలం ఉప్పులూరు గ్రామంలో కోడిపందాలు నిర్వహించిన ప్రాంతంలో అగ్రవర్ణ పెత్తందారులైన పామర్తి గోపీచంద్‌తో పాటు ఆయన అనుచరులు మరో ఏడుగురు కలిసి ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన 11 మంది కూలీలపై దాడి చేసిన ఘటనను ఖండిస్తూ సోమవారం భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్‌లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే. క్రాంతిబాబు, సిఐటియు జిల్లా నాయకుడు జి. రామకృష్ణ మాట్లాడారు. సంక్రాంతి సంబరాల పేరుతో రాష్ట్రంలో జూద క్రీడలు, కోడిపందాలు యథేచ్ఛగా జరుగుతున్నా పోలీసుల పర్యవేక్షణ కనిపించడం లేదని విమర్శించారు. దాడి ఘటనలో బాధితులను బట్టలూడదీసి తాళ్లతో కట్టేసి దుర్భాషలాడుతూ అమానుషంగా కొట్టడం దుర్మార్గ చర్యగా వారు ఖండించారు. దళితులు, బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం, హోంమంత్రి, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్పందించకపోవడం వారి వైఖరిని స్పష్టంగా చూపుతుందని అన్నారు. ఇప్పటికైనా హోంమంత్రి స్పందించి పామర్తి గోపీచంద్‌తో పాటు దాడికి పాల్పడ్డ అనుచరులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఇంజేటి శ్రీనివాస్, ఎస్.లారెన్స్ కుమార్, డి.త్రిమూర్తులు, వేంద్ర సత్యనారాయణ, చెల్లబోయిన వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# శిరగాలపల్లి గ్రామంలో జేసి రాహుల్ కుమార్ రాత్రి బస

**- రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి**



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** యలమంచిలి మండలం శిరగాలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మీ భూమి – మీ హక్కు గ్రామసభలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకముల పంపిణీ పై అవగాహన కొరకు గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శిరగాలపల్లి గ్రామంలో 2023 సం.ము నందు జరిగిన రీ సర్వే పూర్తయినదని, ఇందులో భాగముగా మొత్తం 675 మంది రైతుల భూములను రీ సర్వే చేసి కొత్తగా సర్వే నెంబర్ల స్థానములో ఎల్‌పి ఎం నెంబర్లు కేటాయించడం జరిగిందని, రీ సర్వే అయిన పిదప పట్టాదారు పాస్ పుస్తకములలో దొర్లిన పొరపాటులు జాయింట్ ఎల్పిఎం నెంబర్లు, ఫోటోల ముద్రణ తప్పుగా జరిగినవి, ఆధార్ నెంబర్లు తప్పుగా ఉన్నవి, మొబైల్ నెంబర్లు తప్పుగా ఉన్నవి, విస్తీర్ణంలో వ్యత్యాసములు ఉన్న పొరపాటులను సరిచేయించుకొనుటకు రైతులు ముందుకు రావాలన్నారు. ఈరోజు రాత్రి బస కూడా ఈ గ్రామంలోనేనని, రైతులకు అందు బాటులో ఉంటానని తెలియజేసారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఈకేవైసీ చేయించుకొని పాస్ పుస్తకాలు పొందాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో ఏ తప్పులు లేకుండా రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పొందేందుకు ప్రతి ఒక్కరు మీ రికార్డులు సరిచూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామంలో భూ వ్యత్యాసాలకు సంబంధించి ఎక్కువ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. ఆధునిక పరిజ్ఞానంతో రైతుల భూ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఆర్డిఓ దాసి రాజు, తహసీల్దార్ గ్రంధి పవన్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పి.శ్యాంసుందర్, గ్రామ సర్పంచ్ చంద్రపాల్, సొసైటీ ప్రెసిడెంట్ చిలికురి బాలాజీ, మాజీ సర్పంచ్ సీతారాం, మండల సర్వేయర్, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ టెక్నీషియన్ సుధాకర్ ఆత్మహత్యపై ఆందోళన








**- పోలీసుల దర్యాప్తు ముమ్మరం**

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ కేంద్రంలో సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న ముప్పిడి సుధాకర్ ఆదివారం ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సోమవారం ఈ కేసు నిమిత్తం ప్రత్యేక అధికారిగా నియమించబడిన ఏలూరు డిఎస్పి రవిచంద్ర మృతుడు కుటుంబ సభ్యులు,ఆసుపత్రి వైద్య అధికారులు సిబ్బంది అపోలో డయాలసిస్ కేంద్రం సిబ్బందిని విచారించి వద్ద నుండి వివరాలు సేకరించారు. తహసిల్దార్ స్లీవాజోజీ,సిఐ ఎం.వి సుభాష్ కూడా దర్యాప్తు ప్రారంభించి మృతుడు ఎందుకు ఈ విధంగా చనిపోయాడనే వివరాలు సేకరించారు. సాయంత్రానికి సుధాకర్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తయింది. ఇది ఇలా ఉండగా మృతుడు సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ ఆందోళన కొనసాగిస్తామని లాగు రవిబాబు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ తదితర కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు మృతిని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మృతుడు మరణిస్తూ తన చావుకు కారణమైన కొమ్ము అజయ్ బాబు,ములకల వీర రాఘవులు,అలుగు ఆనంద్ శేఖర్ యనమల కరుణకుమారిలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. పట్టణంలో ముప్పిడి సుధాకర్ ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని మంచినీటి ఆర్వో షెడ్డులో ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో మృతిని బంధువులు,కుటుంబ సభ్యులు,స్నేహితులు అధిక సంఖ్యలో వచ్చి మృతుడు మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారి అయిన డిఎస్పి రవిచంద్ర సమగ్ర విచారణ చేపట్టారు. విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



**చాట్రాయి,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలని మండల పశువైద్యాధికారి శివ నాగేంద్రబాబు తెలిపారు. చాట్రాయి గ్రామంలో సోమవారం పశు ఆరోగ్య శిబిరం లలో భాగంగా క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో 32 ఎదకురాని చూడు నిలవనీ పశువులను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. 16 పశువులకు ఎద ఇంజక్షన్లు చేయడం జరిగింది. 45 దూడలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది. 72 పశువులకు నట్టాల నివారణ మందులు అందించడం జరిగింది. 142 గొర్రెలకు బొబ్బి వ్యాధి నివారణ టీకాలు అందించడం జరిగింది. 392 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది. పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన, 85శాతం రాయితీతో ఇన్సూరెన్స్ పథకం గురించి వివరించడం జరిగింది మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి. శివ నాగేంద్ర బాబు తెలియజేశారు.

## చాట్రాయికి ఎమ్మార్వోను నియమించాలి

**- జిల్లా కలెక్టర్‌కు**

**బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీకర్ వినతి**



**చాట్రాయి, మేజర్ న్యూస్** చాట్రాయి మండలానికి శాశ్వత ఎమ్మార్వోను నియమించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వినీ కోరినట్లు బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీకర్ తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గత పది నెలలుగా మండలంలో ఎమ్మార్వో లేకపోవడంతో రెవిన్యూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇంచార్జ్ ఎంఆర్ఓ ద్వారా ప్రజలకు ప్రయోజనం లేదని, సమస్యలు విన్నవించుకోవటానికి నూజివీడు వెళ్ళవలసి వస్తుందన్నారు. త్వరితగతిన ఎమ్మార్వో ను నియమించాలని మండల ప్రజలు తరపున కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. నగడపాటి సత్యనారాయణ ,కుర్ర సుబ్బారావు , నెలరాజు, గుమ్మడి చైతన్య ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** పెనుగొండ పుణ్యక్షేత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మహిషాసుర మర్దిని ఆలయాన్ని మంగళవారం జరగనున్న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ ఏసీ సూర్యప్రకాష్, ఇన్‌స్పెక్టర్ సత్యవరప్రసాద్ ఆలయాన్ని సందర్శించి, ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు, భక్తుల భద్రత, పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం భక్తుల సమక్షంలో సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు ఆలయ అధికారులకు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత ఆలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకులకు అండగా మంత్రి పార్థసారధి



**ఆగిరపల్లి,మేజర్ న్యూస్:** ఆగిరిపల్లి మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమానికి సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా మంత్రిమాట్లాడుతూమల్లవల్లి కోటేశ్వరరావు పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి, ఆగిరిపల్లి మండల ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,కుటుంబానికి ఆదరణ ఓదార్పు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.తమ జీతం పార్టీ అభివృద్ధి కి పేద ప్రజల సేవకు అంకితం చేసారని, గొప్ప నిబద్ధత గల నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మండల పార్టీ అధ్యక్షులు నక్కనబోయిన వేణు, ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు,చిట్టినేని శివరామకృష్ణ, మడుపల్లి గోపాల్, గంప నాగరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులు, క్రైస్తవులు,మైనార్టీలకు నిరంతర సేవే లక్ష్యం



**– రూ.1కోటి 80 లక్షలతో క్రిస్టియన్ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** దళితులు, క్రైస్తవులు,మైనార్టీ వర్గాలకు సేవ చేయాలనే కోరిక నిరంతరం ఉంటుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో 27వ వార్డులో కోటి 80 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా 27వ వార్డు బద్దే వారి పేటలో పూలపల్లి ఛానల్ పై రూ 30 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు, మరో కోటి 50 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ సుందరీకరణ, అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో పుట్టుక, చనిపోవడం వంటివి ఎంతో పవిత్రమైనవి అన్నారు.పుట్టినరోజును ఏ విధంగా వేడుక చేసుకుంటున్నామో, ఆఖరి మజిలీ స్మశానానికి వెళ్లేటప్పుడు కూడా అదే విధంగా ఉండాలనే ఉద్దేశంతోనే క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్‌ను సుందర వనం గాను,అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చానన్నారు. అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తానని మంత్రి రామానాయుడు హామీ ఇచ్చారు. దళితులు, క్రైస్తవులు, మైనార్టీల సంక్షేమమే ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలోకి తీసుకెళ్లాలని అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 180 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి వెచ్చించగా గత వైసిపి ప్రభుత్వం లో నిధులను పక్కదారికి మళ్ళించారన్నారు.

పాలకొల్లులో ముస్లిం షాది ఖానా, మూడు కోట్లతో గౌడ శెట్టిబలిజ కళ్యాణమండపం,75 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లలో అబద్ధ పనులు జరుగుతున్నాయి అన్నారు.పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.పాస్టర్ సనమండ ఎబినేజర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అభివృద్ధికి నోచుకోలేని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ను ఏ నాయకుడు పట్టించుకోలేదని, తొలిసారిగా మంత్రి రామానాయుడు మా పట్ల ఉన్న అభిమానంతో, ప్రేమతో కోటి 80 లక్షల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నందుకు అందరి తరపున కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నానన్నారు.

# ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరయ్యే విధంగా శ్రద్ధ



**– బీసీ,ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి**

**– పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ విజయవంతం చేయాలి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు,విద్యార్థుల హాజరు,పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి సెలవులు అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలలకు, ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వసతి గృహాలకు హాజరయ్యే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్స్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.వసతి గృహాలలో డోర్లు, కిటికీలు, విద్యుత్ సరఫరా, దోమతెరలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పై కలెక్టర్ సమీక్షిస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కేవలం రెవెన్యూ శాఖదీ మాత్రమే కాదని, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఫిబ్రవరి మాసంలో పంపిణీ చేయు పట్టాదార్ పాస పుస్తకాలలో పేరు, ఫోటో,ఆధార్,సర్వే నంబర్ తదితర వివరాల నమోదులో ఒక్క తప్పు కూడా ఉండకూడదన్నారు. ఈ విషయంపై డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి , డిఆరచవతీతీచ బి శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారి వై. దోసిరెడ్డి,డ్వామా పిడి డా కె సి హెచ్ అప్పారావు, డిపిఓ ఎం రామ్నాథ్ రెడ్డి, డి.ఎస్.ఓ ఎన్ సరోజ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా అభివృద్ధి – సంక్షేమ కార్యక్రమాలు అమలు

**– టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేలక్ష్యంతో ప్రజాసమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు విచ్చేసిన వారి నుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇదేసమయంలో ఒక విభిన్న ప్రతిభావంతునికి ట్రైసైకిల్‌ను ఎమ్మెల్యే చంటి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు మేలు చేయాలనే సదాలోచనతోనే ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ఈక్రమంలో ప్రజలందరి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వస్తున్నానన్న ఆయన,,, రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాసమస్యలకు చెల్లుచీటి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, టిడిపి జిల్లా మీడియా కో – ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ నాయకులు బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధికంగా ఇళ్ల పట్టాలు పంచిన మహానుభావుడు 'పాలడుగు'

**– విగ్రహావిష్కరణలో మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు టౌన్ రాజీవ్ సర్కిల్ వద్ద నిర్మించిన మాజీ మంత్రి స్వర్గీయ పాలడుగు వెంకట్రావు విగ్రహ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూజివీడు అనగానే గుర్తుకొచ్చేది పాలడుగు వెంకట్రావు అని గుర్తుచేశారు. నాడు మంత్రి గా ఉన్న అనతి కాలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యధికంగా ఇళ్ళ పట్టాలు పంచిన మహానుభావుడని గుర్తుచేశారు. తమ జీవితాంతం పేద ప్రజల ఉన్నతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు.నూజివీడు నియోజకవర్గంలో ఎక్కువ శాతం అటవీ భూముల ఉండడంతో వ్యవసాయ సాగు కోసరం పేదలకు పట్టాలు ఇవ్వమని ప్రభుత్వంతో పోరాడిన గొప్ప వ్యక్తి వెంకట్రావు అన్నారు.నాడు నూజివీడు పట్టణానికి ఇండోర్ స్టేడియం తెచ్చిన వ్యక్తి అని గుర్తుచేశారు. నేడు సుమారు. రూ.1.80 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని త్వరలో అందరికీ అందుబాటులో ఉంటుందని గుర్తుచేశారు.ఆయన శిష్యులు అనేక మంది ఉన్నత పదవుల్లో ఉన్నారని, వారి కోరిక మేర విగ్రహాన్ని అవిష్కరించామని తెలిపారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.నాడు మల్లవల్లి పారిశ్రామిక పార్క్ రావడానికి నావంతు కృషి ఉందని, వెంకట్రావు ఆలోచన అంతా నూజివీడు అభివృద్ధి పైనే ఉండేదని గుర్తుచేశారు.తమ జీవితాంతం పేద ప్రజలకు అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వెంకట్రావు కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.